# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**తేది: 08.03.2017**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ద్రావిడ విశ్వవిద్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ద్రావిడ విశ్వవిద్యాలయంలోని భాషా భవన్ సెమినార్ హాలులో వర్సిటీ ప్రథమ మహిళ ఆచార్య పి.బి. దేవకి గారి అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య దేవకి గారు మాట్లాడుతూ... భావోద్వేగాలను అదుపు చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరు ఎవరికి వారు మంచి వాటిని తీసుకోవడం చెడు భావోద్వేగాలను తగ్గించుకోవాల్సిన ప్రయత్నం చేయాలన్నారు. మహిళలు చైతన్యవంతంగా ఉండానలి, స్త్రీ పురుషులు సమానంగా ఉండానలి పురుషుల కంటే తక్కువ అన్న భావన తొలగించుకోవాలని, కాళీపట్నం రామారావు కథల్లో మహిళలు ఏవిధంగా సమాజంలో ఉండాలో చెప్పారని తెలియజేశారు. గౌరవ అతిథిగా పాల్గొన్న పారిశ్రామికవేత్త సుజనాశేఖర్ గారు మాట్లాడుతూ... మహిళలు ఇంట్లో ఆర్థిక వేత్తగా ఉంటుందని, వారికి ఆర్థిక స్వాతంత్రం కలిగుండాలని తెలియజేశారు. ఒక ఇంట్లో మహిళ విద్యావంతురాలలైతే ప్రపంచమంతా విద్యావంతులవుతారని తెలియజేశారు. ప్రత్యేక అతిథిగా కుప్పం ఎస్.వి. గ్రామీణ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ పద్మావతి గారు మాట్లాడుతూ... బ్యాంకుల్లో ఈ మధ్య నల్లధనం నియంత్రణలో ఎన్నో రకాల సమస్యలు ప్రజల ద్వారా, ప్రభుత్వం ద్వారా వచ్చే సమస్యలను, ప్రణాళికలను చక్కగా అమలు చేయాలన్న భావోద్వేగాలు చాలా ముఖ్యమైనవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ, ద్రావిడ విశ్వవిద్యాలయం ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డా.ఎన్.సుశీల, వర్సిటీ బోధన, బోధనేతర మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




